శరీరంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలను చెప్పుకోవటానికి సహజంగా ఉండే బిడియంతో పాటు బయటకు తెలిస్తే బంధువులు అనాదరిస్తారనే సామాజికపరమైన ఒత్తిళ్ల కారణంగా మహిళలలో ఈ వ్యాధులు ముదురుతాయి. అవి ఎప్పుడో బయటపడతాయి. అప్పటి వరకు నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రాణహానికి కూడ దారితీయవచ్చు. కనుకనే పరమ కారుణ్యమూర్తులు, పూజ్యులు పరమహంస పరివ్రాజకులు **శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు** సమాజంలో ఉన్న ఈ స్థితిని గమనించి తమ సంస్థ ద్వారా విస్తృతంగా 1000కి పైగా మహిళా ఆరోగ్య శిబిరాలు నిర్వహింపజేసి ఇప్పటి వరకు 10 లక్షలకు పైగా మహిళలకు (స్క్రీనింగ్) పరీక్షలు జరిపించి వారికి తగిన వైద్యాన్ని అందించారు. మనదేశంలోనే కాక నేపాల్ వంటి దేశాల్లో కూడా మహిళా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి కూడా వైద్య సహాయాన్ని అందించారు. వారి ఆదేశానుసారం నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరానికి మహిళలు వచ్చి తమ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకొని తగిన వైద్య సహాయాన్ని స్వీకరించండి.

ఈ అవకాశాన్ని మహిళలు తప్పకుండా వినియోగించుకోవలసిందిగా కోరుతూ మీరు ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన జీవితాలను గడపాలని ఆకాంక్షించటమే కాక మీకు చక్కటి వైద్య సహకారాన్ని అందించాలనే అభిలాషతో ...

ఇట్లు

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపు**

**మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ**

మరియు

**వికాసతరంగిణి**

హనుమకొండ, వరంగల్.

మరిన్ని వివరాలకు

98492 77389, 95154 17812, 98494 49476, 98663 22545

"మాధవ సేవగా సర్వ ప్రాణిసేవ"  "స్వీయ ఆరాధన - సర్వ ఆదరణ"

జై శ్రీమన్నారాయణ



పూజ్యులు, సత్యసంకల్పులు, పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో...

పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో

**వికాసతరంగిణి మరియు**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ**

**సంయుక్తంగా నిర్వహించు**

# మహిళా ఆరోగ్య వికాస్ అవగాహన-చికిత్సా శిబిరాలు

మహిళా ఆరోగ్య వికాస్, వరంగల్ కన్వీనర్, ప్రముఖ వైద్యులు **డా॥ బచ్చు వీణ,** యం.డి. (గైనకాలజిస్ట్), సహాయంతో పారా మెడికల్ సిబ్బంది సహకారంతో, పెద్దాపురం గ్రామంలో (ఆత్మకూరు మండలం, వరంగల్ జిల్లా) మంగళవారం 12-8-2019 మరియు అక్కంపేట గ్రామంలో (ఆత్మకూరు మండలం, వరంగల్ జిల్లా) బుధవారం 13-8-2019 తేదీలలో ఉదయం 8 గంటల నుండి మహిళలకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహింపబడతాయి.

**ఈ శిబిరంలో**

1. ఉదయం 8 గంటలకు ప్రారంభింపబడుతుంది.
2. స్త్రీల గర్భసంచులకు సంబంధించిన వ్యాధి నివారణలు, చికిత్సలు నిర్వహించబడతాయి. అందుకు తగిన సూచనలు **సత్య హాస్పటల్** (లక్ష్మీటాకీస్ దగ్గర, వరంగల్) వారి సౌజన్యంతో అందించబడును.